
manachourasta
# మన చౌరాస్తా
The Complete News way

మన చౌరాస్తా
Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 187 | మంగళవారం | 24.12.2024



# భూ బకాసురులు

## ఖాళీ కనిపిస్తే చాలు కబ్జా

- సర్కారు భూములు స్వాహా చేస్తున్న ఘనులు
- అధికారాన్ని అడ్డంపెట్టుకుని అక్రమాలు
- సహకరించిన అధికారులకు లంచాలు
- అడ్డుకున్న వారికి బెదిరింపులు

మన చౌరాస్తా ప్రత్యేక కథనం

COMING SOON

జనగామ జిల్లాలో ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోతుంది. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు కబ్జాలు చేస్తూ సర్వే నంబర్లు మార్చేసి మరీ బేరం పెడుతున్నారు కొందరు ఘనులు.. ఇలా వారు అప్పనంగా భూములను అమ్ముకుంటున్నా.. సంబంధిత అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నేతల ప్రధాన అనుచరులుగా చెలామణి అవుతూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై 'మన చౌరాస్తా' ప్రత్యేక కథనం త్వరలో...



సంక్రాంతి వరకు కాల్వల్లో **3**

## నీళ్లు ఉండాలి

- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



మీ సమస్యలు **4**

## అన్నీ తెలిసిన వాడిని..

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



రైతును రాజు **2**

## చేయడమే లక్ష్యం

- మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్

General News



# సీఎం రేవంత్‌రెడ్డి రైతుల పక్షపాతి

- **జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్**

**జనగామ, మన చౌరాస్తా :** సీఎం రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి అని జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. సోమవారం జాతీయ వ్యవసాయ దినోత్సవం సందర్భంగా జనగామ వ్యవసాయ మార్కెట్ ఆవరణలో రైతు విగ్రహాలకు ఆయన పూలమాల వేసిలు వేసి రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శివరాజ్ మాట్లాడుతూ రైతును రాజుని చేయడం తమ ప్రభుత్వం లక్ష్యమని, రైతుల కోసం రైతు భరోసా, రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దే అన్నారు. మార్కెట్ అభివృద్ధి కోసం తాను ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మోకు కనకారెడ్డి, పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ రైతు శ్రేయస్సు కోసం రైతు అభివృద్ధి కోసం మార్కెట్ కమిటీ పాటుపడాలని, మార్కెట్ అభివృద్ధి కోసం సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్లు గొంగిడి నరసింహా రెడ్డి, చిమలపటి రవీందర్, ఏఎంసీ డైరెక్టర్లు బుట్రేడ్డి శ్రీలత రెడ్డి, నాగ బండి రవీందర్, భానోత్ బాన్సీనాయక్, బంధ కుమార్, ఏఎంసీ సూపర్ వైజర్లు శ్రీనివాస్, నాగార్జున, జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, సేవాదళ్ నాయకులు సుంకరి శ్రీనివాస్ రెడ్డి, దాసరి శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బడికే కృష్ణస్వామి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రకాష్ యాదవ్, నాయకులు రామోజీ, మిట్య నాయక్, స్టాలిన్, ప్రసాద్, మచ్చ ప్రవీణ్, వినోద్, పృథ్వీరాజ్, రఘు, ప్రభాకర్, ప్రవర్తన్, రైతులు రామచందర్, ఎల్లయ్య, కొమురయ్య బీరయ్య, పుట్టపాక కుమార్, రమేష్, రాజు, ఏఎంసీ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# అన్నదాతలు ఆనందంగా ఉండాలి

- **స్టేషన్‌ఘన్‌పూర్ మార్కెట్ చైర్‌పర్సన్ లావణ్య శిరీష్ రెడ్డి**

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** అన్నదాతలు ఆనందంగా ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్టేషన్‌ఘన్‌పూర్ మార్కెట్ చైర్‌పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్‌రెడ్డి అన్నారు. జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని సోమవారం ఘనపురంలోని మార్కెట్‌లో వేడుకలు నిర్వహించారు. వైస్ చైర్మన్ నూకల ఐలయ్యతో పాటు డైరెక్టర్లతో కలిసి చైర్‌పర్సన్ రైతులను ఘనంగా సన్మానించి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో ట్రేడర్స్, పలు గ్రామాలు రైతులు పాల్గొన్నారు.





## ఘనంగా రైతు దినోత్సవం..

ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రంలోని నాగభూషణం మెమోరియల్ పాఠశాలలో సోమవారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు పంటలు సాగు చేసే సమయంలో పడే పాట్లను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. అనంతరం పోలాల్లో క్షేత్ర పర్యటన జరిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులను పాఠశాలలో సన్మానించారు.

**- బోథ్, మన చౌరాస్తా**





# పంచతంత్ర పాఠశాలలో రైతు దినోత్సవ వేడుకలు

**చేర్యాల, మన చౌరాస్తా :** రైతు దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు రైతు వేశాధారణ లో అందరిని ఆకట్టుకున్నారు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది వ్యవసాయం చేస్తున్నటువంటి రైతుల దగ్గరికి వెళ్లి వారిని శాలువాతో సన్మానించారు. విద్యార్థులకు ఈ సందర్భంగా రైతుల యొక్క ప్రాముఖ్యత వ్యవసాయం గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్యామల మాట్లాడుతూ రైతు లేనిదే దేశం లేదని, రైతే రాజు అని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# పీవీ నరసింహారావు వర్ధంతి

**పాలకుర్తి , మన చౌరాస్తా :** మహనీయుల ఆశయ సాధన దిశగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గం బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ అన్నారు. సోమవారం పాలకుర్తిలో మాజీ ప్రధాని వర్ధంతి వేడుకను నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. పీవీ చిత్రపటానికి వారు పూలమాలవేసి సేవలను కొని ఆడారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు గీరగాని కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాదాస్ హరీష్, మైనార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ సలీం , పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు బండి పెల్లి మణెమ్మ , మాజీ సర్పంచ్ మజ్జిగ శ్రీశైలం, సీనియర్ నాయకులు పెనుగొండ రమేష్ ఎడవెల్లి సోమల్లయ్య, పట్టణ కార్యదర్శి పన్నీర్ వెంకన్న, మజ్జిగ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

పాలకుర్తి , మన చౌరాస్తా : జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆరో రాష్ట్ర మహాసభల పోస్టర్ ను మండల విద్యాధికారి పోతుగంటి నరసయ్య సోమవారం విద్య వనరుల కేంద్రంలో ఆవిష్కరించారు. సంఘం మండల అధ్యక్షుడు వీరమళ్ళ బాబయ్య మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలనీ కోరారు. ఇంత వరకు పీఆర్‌సీ ఊసే లేదని, పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . మండల ప్రధాన కార్యదర్శి చిదురాల రమేష్ మాట్లాడుతూ.. జీవో 317 బాధితులకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తోట వెంకట్, జిల్లా అకాడమిక్ సెల్ కన్వీనర్ నేతి కొండయ్య, గుగులోతు బలరాం, ముషీర్ ఖాన్, మండల ఉపాధ్యక్షురాలు పద్మ, ట్రెజరర్ తమ్మి మధు, ఉప్పలయ్య, కారుపోతుల శ్రీనివాస్,సరస్వతి, నీలకంఠం, డి రాములు, గంధసిరి ప్రసాద్ ఉపాధ్యక్షులు కూటిగంటి శ్రీనివాస్, అన్నపూర్ణ, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

Local News



# సంక్రాంతి వరకు కాలువల్లో నీరు ఉండాలి

- నీటి నిర్వహణపై దృష్టి సారించాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**జనగామ, మన చౌరాస్తా :** ఈ రబీ సీజన్‌లోనే ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని చిట్టచివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని అందుకు అనుగుణంగా నీటి పారుదల శాఖ అధికారులు పని చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య రెడ్డి, జనగామ, ఘనపూర్ ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, యూనిట్ 1, 2ల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు కింద గల భూసేకరణ ప్రక్రియ సత్వరమే పూర్తికావాలని, యాసంగిలో పంటలకు అన్ని రిజర్వాయర్ల కింద ఉన్న చెరువుల్లో నీటిని నింపేందుకు తప్పనిసరిగా కృషి చేయాలని, రెండో పంట వరకు రైతుల పొలాలకు నీరు అందించాలని, రిజర్వాయర్, చెరువుల్లో ఏర్పడిన గుర్రపు డెక్క, పేరుకుపోయిన చెత్తచెదారాన్ని తొలగించాలని, అశ్వరావుపల్లి రైట్ మెయిన్ కెనాల్, ధర్మసాగర్, నవాబుపేట, ఉప్పుగల్లు, తదితర కెనాల్ పనులను వేగవంతం చేసి, త్వరగా పూర్తిచేయాలని, నాలుగు పంపుల ద్వారా రిజర్వాయర్ లలో నీటిని నింపాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నీటిని వృథాగా పోనివ్వొద్దని, జనవరి 8 కల్లా నియోజకవర్గ పరిధిలోని పొలాలకు నీటిని అందించాలని, అధికారులు సివిల్ వర్క్ లపైనే కాకుండా మెయింటనెన్స్, నీటి నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. అంతకుముందు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు కింద ఫేస్ 3లోని ప్యాకేజీ 6, 7, 8 పునరుద్ధరణ పనుల వారీగా క్షుణ్ణంగా సమీక్షించారు. సమీక్షలో ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గ తహసీల్దార్లు, సీఈలు, ఏఈలు, డీఈలు పాల్గొన్నారు.



## స్వామి శ్రద్ధానంద ఆదర్శప్రాయులు

**నల్లగొండ, మన చౌరాస్తా :** స్వామి శ్రద్ధానంద ఆదర్శప్రాయులని ఆయన విద్యావేత్తగా, ఆర్య సమాజ్ కార్యకర్తగా ప్రసిద్ధి గాంచిన గొప్ప వ్యక్తి అని ఉమ్మడి రాష్ట్రాల ఆర్య ప్రతినిధి సభ మంత్రి హరికిషన్ వేదాలంకర్ అన్నారు. సోమవారం ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో స్థానిక కాకతీయ హైస్కూల్ లో స్వామి శ్రద్ధానంద 98వ బలిదాన దినోత్సవం సందర్భంగా యజ్ఞం నిర్వహించి శ్రద్ధానంద స్వామి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటిసారిగా ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్‌లో గురుకులాలను స్థాపించారని, స్త్రీలకు విద్య బోధించడంలో కీలక పాత్ర పోషించి శ్రద్ధానంద స్వామి దయానంద సరస్వతి ఉపన్యాసానికి ప్రభావితులై సామాజిక సంస్కరణ ఉద్యమంలో ముఖ్యపాత్రను పోషించారని అన్నారు. సరస్వతి బోధనలను ప్రచారం చేసిన ప్రముఖ వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో ఆర్య సమాజ్ అధ్యక్షుడు బోయపల్లి కృష్ణారెడ్డి, కార్యదర్శి గోపాల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు కోటయ్య, లక్ష్మీనర్సు, షాపల్లిరవి ప్రసాద్ రావు, వేద మిత్ర, పాఠశాల కరస్పాండెంట్ నాగేందర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## శ్రద్ధతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

**నర్మెట, మన చౌరాస్తా :** విద్యార్థులు శ్రద్ధతో చదివితేనే ఉత్తమ ఫలితాలు సాధిస్థారని లయన్స్ క్లబ్ జనగామ బి బాయ్స్ అధ్యక్షుడు డాక్టర్ డి.శివశంకర్ రావు అన్నారు. తమ క్లబ్ ఆధ్వర్యంలో నర్మెట మండలం అమ్మాపూర్ గ్రామ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్, ఎగ్జామ్ ప్యాడ్స్ వితరణ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు తోట రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో శివ శంకర్ రావు మాట్లాడుతు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. లయన్స్ క్లబ్ కార్యక్రమాల గురించి వివరిస్తూ ఎక్కడ సేవలు అవసరమో అక్కడ లయన్ చేరుతారు అనే నినాదం స్ఫూర్తితో మీ పాఠశాలకు వచ్చామని, అది తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ఉపాధ్యాయులు పరీక్షల సమయంలో విద్యార్థులు పాటించాల్సిన మెలకువలు గురించి వివరించారు. కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు బి.బాల భరధ్వాజ్, కార్యదర్శి బాలకృష్ణ, కోశాధికారి కె.అనిల్ కుమార్, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ కన్న శ్రీనివాస్, రాము, ఉపాధ్యాయులు ఎం.అంబదాస్, కె.రమేశ్, పి.భాస్కర్, సీహెచ్ మహేందర్, ఎం.రమేశ్, వై. సరళ, ఎం.మంజుల తదితరులు పాల్గొన్నారు.






## రామానుజన్ చేసిన సేవలు ఎనలేనివి

**నల్లగొండ, మన చౌరాస్తా :** గణిత శాస్త్రానికి శ్రీనివాస రామానుజన్ చేసిన సేవలు ఎనలేనివని స్రవంతి స్కూల్ కరస్పాండెంట్ వారణాసి రజనికాంత్ శర్మ అన్నారు. సోమవారం గణిత దినోత్సవం సందర్భంగా పాఠశాలలో గణిత శాస్త్రంపై విద్యార్థులు రూపొందించిన గణిత ప్రాజెక్టులు ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్య జీవితంలో గణితం ఎంతో అవసరమని అన్నారు. ఎంతో మంది విద్యార్థులు గణితంలో తమ ప్రతిభను అద్భుతంగా సష్టించారని, సులభంగా అర్థమయ్యేలా నమూనాలు రూపొందించారన్నారు. శ్రీనివాస రామానుజన్‌ను స్ఫూర్తిగా విద్యార్థులు గణితంపై జీవితంలో పైకి రావాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టులో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటరమణ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బైక్ ర్యాలీని సక్సెస్ చేయండి



**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాలను రెవిన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని నేడు మంగళవారం జరిగే బైక్ ర్యాలీ ని విజయవంతం చేయాలని జేఏసీ అధికార ప్రతినిధి అందే అశోక్ అన్నారు. ఉదయం 10:30 గంటలకు చేర్యాల పట్టణంలో ని సుభాష్ చంద్ర బోస్ విగ్రహం హనుమాన్ టెంపుల్ నుండి సిద్దిపేట కలెక్టరేట్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం సిద్దిపేట కలెక్టర్ కి వినతి పత్రం సమర్పిస్తామన్నారు. చేర్యాల, మద్దూర్, కొమురవెల్లి, దూల్మిట్ట మండలాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన బైక్ ర్యాలీ ని విజయవంతం చేయాలనీ కోరారు.




## సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేటలోని ప్రధాన చౌరస్తాలో సిపిఎం పార్టీ జనగామ జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని కరపత్రాల ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ గారు మాట్లాడుతూ ఈనెల 27,28 తేదీలలో స్టేషన్ఘన్పూర్ లో జరిగే సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ నాయకులు, పార్టీ సానుభూతిపరులు, ప్రజలు, కార్మికులు, కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు అన్నబోయిన రాజు, హమాలీ నాయకులు ఎర్ర కనకయ్య ,సిద్ధిరాములు, చెప్పాల నరసింహులు, బండారి రాములు, తెలుగులో యాదగిరి, కొమురయ్య, వెంకటయ్య, భాష, సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

General News



# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ, మనచౌరాస్తా : ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవో వెంకన్నతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా 76 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారం కోసం అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, అప్పటికప్పుడు దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో జనగామ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్, డిప్యూటీ జెడ్పీ సిఈఓ సరిత, డిఆర్‌డిఓ వసంత, డిఎఓ రామారావు నాయక్, డీఎం సీఎస్ హాతీరాం, డీసీఎస్ఓ సరస్వతి, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మీ సమస్యలు తెలిసిన వాడిని..

**-జీవో నంబర్ 16ను వెంటనే పునరిద్ధరించాలి**

**రెగ్యులరైజేషన్ కోసం పోరాటం చేస్తాం..**

**జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి**



జనగామ, మన చౌరాస్తా : 'సమగ్ర శిక్షా అభియాన్ లో పనిచేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులకు రెగ్యులరైజేషన్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదు.. మీ అందరి సమస్యలు తెలిసిన వాడిని.. మీ పోరాటంలో నా కృషి తప్పకుండా ఉంటుంది.. రెగ్యులరైజేషన్ కోసం బీఆర్ఎస్ తరఫున పోరాటం చేస్తాం..' అని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులరై జేషన్ కోసం తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరవధిక సమ్మె 14వ రోజుకు చేరింది. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని సోమవారం ఎమ్మెల్యే పల్లా సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కోసం 14 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా.. ఈ ప్రభుత్వానికి పట్టింపు లేదన్నారు. విద్యాశాఖ మంత్రి కూడా లేడని, ఈ విషయాన్ని అసెంబ్లీలో కూడా చర్చించామన్నారు. గత ప్రభుత్వంలో 10 సంవత్సరాలు విద్యాశాఖలో పనిచేస్తున్న ఉద్యో గాలకు సంబందించిన ఏమి సమస్యలున్నా తన దగ్గరికి వచ్చేవారని, ఆనాడు విద్యాశాఖ మంత్రి, ఉన్నాతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేశానని గుర్తుచేశారు. ఇవాళ ముఖ్యమంత్రి, ఇంతకు ముందు మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క వీళ్ళందరూ ఆనాడు క్రమబద్ధీకరణ చేయిస్తామని హామీ ఇచ్చారని.. ఇప్పటికి ఏడాదికి పైగా గడిచినా, ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలను, ప్రత్యేకించి సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలనే డిమాండ్‌ను వినడానికి, పరిష్కరించేందుకు కూడా సమయం ఇవ్వడం లేదని విమర్శించారు. జనగామ గడ్డ ఉద్యమాలకు పురిటి గడ్డ.. ఇక్కడ ఉన్నా వారందరూ పోరాటం నుంచి వచ్చి వారేనన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండి వైఖరి విడి కచ్చితంగా రెగ్యులరైజ్ చేయాలని, జీవో నెంబర్ 16 కాకపోతే ఇంకో జీవో నెంబర్ తీసుకోని ఇచ్చి న్యాయమైన కోరికలు తీర్చాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వెంట జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ జమున, బీఆర్ఎస్ నాయకులు తాళ్లపల్లి సురేశ్‌రెడ్డి, ముస్త్యాల దయాకర్, పానుగంటి ప్రవీణ్, ఉల్లెంగుల సందీప్ తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

జనగామ పట్టణ కేంద్రంలోని 18వార్డుకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రేణుకుంట నాగభూషణం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి సోమవారం నాగభూషనం స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలు చల్లి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.






# ఘనంగా గణిత దినోత్సవం

**జనగామ, మన చౌరాస్తా :** పట్టణం లోని ప్రభుత్వ గురుకుల పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం లయన్స్ క్లబ్ మిలీనియం అధ్యక్షుడు గాదె నర్సింహులు ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ కె శ్రీనివాస్ రావు అధ్యక్షతన జరిగింది. విద్యార్థులకు గణిత రంగోలి, క్విజ్, పోటీలు నిర్వహించిప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రీజనల్ చైర్మన్ చందుపట్ల రవీందర్ రెడ్డి, పూర్వ రీజనల్ చైర్మన్ శ్రీరాం శ్రీనివాస్, జోన్ చైర్మన్ రంగరాజు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నిత్య దైనందిన జీవితంలో గణితం అనేది చాలా ప్రాముఖ్యత కలిగి ఉందన్నారు. ప్రజల అవసరాలకు ఉపయోగపడుతుందని, అందుకే ప్రతి సంవత్సరం డిసెంబర్ 22 నాడు గణిత పితామహుడు శ్రీనివాసరావు రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవం జరుపుకుని ఆయనను గుర్తు చేసుకొని ఆయన గొప్పతనాన్ని విద్యార్థులకు వివరిస్తున్నట్లు చెప్పారు. గణిత రంగోలి ద్వారా విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమాలు ఆహుతులను ఆకర్షించడం జరిగింది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నర్సింహులు, రవీందర్, టీచర్లు ముదిగొండ రాణి, బి.ఆంజయ్య, టి.రజిత, జి.సునీత, క్లబ్ కోశాధికారి బండ భిక్షపతి, పూర్వ అధ్యక్షులు కాముని శ్రీనివాస బాబు, బైరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




# ప్రేక్షకులకు ప్రత్యేక చట్టం తేవాలి

**జనగామ, మన చౌరాస్తా :** సినిమా వినోదం, ప్రేక్షకుల కోసం తెలంగాణ ప్రభుత్వం భద్రత చట్టం తేవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా అధ్యక్షుడు దడిగే సందీప్ అధ్యక్షత వహించగా ధర్మభిక్షం మాట్లాడుతూ ప్రభుత్వం ముందు చూపు లేకుండా సినిమా టికెట్టు పెంచేసి సామాన్య ప్రజల పైన భారం వేసిందన్నారు. అదే విధంగా ఇష్టను సారంగ ప్రీమియర్ షోలకి అనుమతులు ఇస్తూ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతోందని ఆరోపించారు. సినిమాలు తీసే వారికే హక్కులు ఉన్నాయా అని ప్రశ్నించారు. సినిమాలో పని చేసే వారికి హక్కులు ఏవి అన్నారు. ఒకవేళ ప్రమాదంలో చనిపోతే ఇన్సూరెన్స్ నష్ట పరిహారం ఎవ్వరు చెల్లించాలన్నారు. ఈ సమస్య పరిస్కార మార్గాలు చుపాలంటే తెలంగాణా ప్రభుత్వం ఒక ప్రత్యేక చట్టం తేవాలన్నారు. ప్రజల భద్రతపై అసెంబ్లీలో చర్చ పెట్టకుండా బాధితులకు న్యాయం చేయకుండా డైవర్ట్ చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు దాసగాని సుమ, యాకాన్న రాథోడ్, ఆర్యా తదితరులు పాల్గొన్నారు.

# విజయ్‌కుమార్ సేవలు అభినందనీయం

**చేర్యాల, మన చౌరాస్తా :** సంఘ సేవకుడు అందె విజయ్ కుమార్ సేవలు మరువలేనివని చేర్యాల ఎస్సై నీరేష్ అన్నారు. చేర్యాల పట్టణంలోని ఇండియా మిషన్ కాంపౌండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన గివింగ్ హాండ్స్ అనే స్వచ్ఛంద సేవ కార్యక్రమాన్ని సోమవారం ఆయన చేతుల మీదుగా ప్రారంభించి మాట్లాడారు. ఉపయోగంలో ఉన్న పలు వస్తువులు, బట్టలను అక్కడ ఉంచడం వల్ల వాటి అవసరం ఉన్నవారు ఉపయోగించుకుంటారని ఇది పేదలకు ఎంతో చేయూతగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవరెంట్ ప్రభుదాస్, పీటర్, కోతి యాకూబ్, అమల క్రిసోలైట్, ఓనేసిమ్, జెస్సీ రాజ్, జోయల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.




# సెయింట్ మేరీస్‌లో సెమీ క్రిస్మస్ సంబురాలు

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కేంద్రంలోని హైదారాబాద్ రోడ్‌లో ఉన్న సెయింట్ మేరీస్ పాఠశాలలో పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మోనో సిగ్నోర్ రెవరెండ్ ఫాదర్ బాలషౌరెడ్డి, పాఠశాల డైరెక్టర్ శ్రీలతరెడ్డి హాజరై క్రిస్మస్ పండుగ ఆవశ్యకతను చిన్నారులకు వివరించారు. డైరెక్టర్ శ్రీలతరెడ్డి మాట్లాడుతూ పిల్లలు వారి ఉజ్వల భవిష్యత్ కు ఇప్పటి నుంచే బాటలు వేసుకోవాలని, ఈ రోజు ఎంత కష్టపడి చదివితే రేపటి రోజు జీవితం సుఖవంతమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన ఏసు జననం దృశ్య రూపకం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జైమోన్ థామస్, జైపాల్ రెడ్డి, పీఆర్‌వో రంగరాజు ప్రసాద్, రాజిరెడ్డి, శాలిం, ప్రమీల, శైలజ, లలిత, కటకం జ్యోతి, నర్మద, శ్రీధర్, సంపత్, క్రాంతి, మైకేల్, రమేష్, హరిత, వాణిశ్రీ, కమల, తస్లీమా బేగం, డేవిడ్ రాజ్, ఉపాధ్యాయులు , విద్యార్థులు, పేరెంట్స్ పాల్గొన్నారు.

ఘనంగా జనగామ నియోజకవర్గ


# క్రిస్మస్ వేడుకలు

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణంలోని స్థానిక గాయత్రి గార్డెన్స్ లో ప్రభుత్వ అధికారులచే ఈ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జనగామ ఆర్డీవో మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద పండుగా క్రిస్మస్ పండగ అని అన్నారు. ప్రపంచమంతా కోట్ల మంది ఈ పండుగను నిర్వహించుకుంటారని, ఈ నేపథ్యంలో క్రైస్తవ సమాజం కోసం రాష్ట్ర ప్రభుత్వం తమవంతు కృషి సహకారం చేస్తుందని తెలిపారు. జనగామలో క్రైస్తవ సమాజాన్ని కొందరు విడగొట్టే ప్రయత్నం చేసిన అధైర్య పడొద్దని, వారికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం నాయకులు పాస్టర్లు , ఆర్ డి ఓతో కలిసి క్రిస్మస్ కేక్ కటింగ్ చేశారు. కార్యక్రమంలో జనగామ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, వివిధ మండల పాస్టర్లు, కాంగ్రెస్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

## అర్జీలను స్వీకరించిన ఆదిలాబాద్ కలెక్టర్

**ఆదిలాబాద్, మన చౌరాస్తా :** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కారమయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. సోమవారం ఆదిలాబాద్ లోని కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీలను పరిశీలించిన కలెక్టర్ పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

**WANTED** విలేకరులు కావలెను




'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812

# Varsha
## Digitals

మీ పుట్టిన రోజు, పెళ్లిరోజుల శుభాకాంక్షలు.. నూతన సంవత్సర గ్రీటింగ్ కార్డ్స్ మరియు క్యాలెండర్లను ఆకర్శనీయంగా డిజైనింగ్ చేయబడును..

వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.

**8555 800 812**

**9676 400 812**

